''హాయ్!''

ఫోన్‌లో వినిపిం న ఆ గొంతుని గుర్తుప ్టింది హారిక. ఆమె నా/ స్వరం విన్న నాగినిలా సంబర ్డింది.

''హాయ్ సురేష్! ఎ ్కడినుంచి?''

''ఆఫీసు నుంచి ఇ ట్టికి బయలుదేర బోతూ, దేవి గారు ం చేస్తున్నారో తెలుసుకుందామని ఫోన్ ేశాను''

''చేసేదేముంది? శ్రీవా ఆఫీసునుంచి వచ్చే వేళ ముంది కదా! ఆయన వచ్చే ిరికి ఏదో ఒక టిఫిన్ చేసి పెట్టాలి. ప్రస్తుతం ఆ ప్రయ ్నంలోనే ఉన్నాను''

అతడు కాస్త కోపాన్ని గొ ్తులో పలికిస్తూనే చెప్పాడు ''నాకు మీ వారి మీద చాల కోపం వచ్చేస్తుంది హారికా''

# గురివి దగిం



# కె. లక్ష్మీకాంతమ్మ

''ఎందుకు?'' ఆమె కాస్త ఆశ్చర్యప డింది.

''ఎందుకేమిటి? ఈ ప్రప చంలోనే అత్యద్భుతం అనిపించే సౌందర్య ఇంట్లో ఉన్నప్పుడు, ఆ సౌందర్యాన్ని క ్ సుకుమారంగా చూసుకోవడం మీవ ్కి తెలియదు. లేకపోతే ఓ పనిపిల్లను పెట్ట ుని నీకు పని తగ్గించొచ్చు కదా?''

ఈ ప్రపంచంలోనే 'అత్య ్భుతం' అనిపించే సౌందర్యం అని తన ందాన్ని పొగడడమే కాదు. ఆప్యాయంగా 'పని ్గించడం' గురించి అతడు మాట్లాడుతుంటే ు ుకు అపరిమితానందం కలిగింది. అదే సమ ంలో ఆమెకు తన భర్త పరాంకుశం గుర్తుకొచ ్డు.

తన భర్త తనను పెద్దగా ్టపెట్టడు. ఉన్నంతలో బాగానే చూసుకుంట ుడు. కానీ... సురేష్ చెప్పినంత సుకుమారంగా ాసుకోడన్నది నిజం. పైగా ఇలా తన అం ్ని గుర్తించి 'అత్యద్భుత ౌందర్యం' అంటూ ఏనాడూ పొగడలేదు. కనీస ... కనీసం ఇలా ఆఫీస్ నుంచి బయలుదేరబోయేముందు 'ఏం చేస్తున్నావ్' అంటూ ఓ ఫోన్ చేసి ఎరగడు.

మూడేళ్ళుగా కాపురం చే ్నా, ఆ విషయాల గురించి ఏనాడూ ఆలోచించలేదు గానీ, మూడు నెల ్రితం సురేష్ తమ ఇంటి ిద్దెమీద పోర్షన్‌లో అద్దెకు దిగినప్పటినుంచి త ో ఈ అసంతృప్తి మొదలై ది. అసలు తనకి లాంటి ఆలోచనా జ్ఞానం క గించినవాడు సురేష్ అని చెప్పుకోవాలి.

సురేష్ బ్యాంక్‌లో పనిచేస్ ్నాడు. ఐదుముప్పావు అంగుల ఎత్తులో అందంగా కనిపిస్తూ ఎప్పుడూ హుషారుగా ఉంటాడు.

పై పోర్షన్‌లో అద్దెకు దిగిన మొదటిరోజే అతడు తనను చూసి నవ్వాడు. రెండో రోజు పలకరించాడు. మూడోరోజు అతడి గురించి చెప్పుకున్నాడు. నాలుగోరోజు తనగురించి అడిగి తెలుసుకున్నాడు.

సురేష్‌కి ఇంకా పెళ్ళికా లేదు. సొంతంగా వంట చేసుకుంటూ చేతులు కాల్చుకుంటూ ఉంటే,

అది తెలిసి తనకే కాస్త బాధగా అనిపించింది. ఓ రోజు శ్రీవారు ఆఫీసుకెళ్ళిపోయాక రెండు కాల కూరలు తీసుకుని మిద్దెమీదకెళ్లింది.

తను తలుపు తట్టడంతోనే తలుపు తెరిచాడు. అప్పుడే స్నానం చేసాడేమో టవల్ నడుముకు చుట్టుకుని ఉన్నాడు అతడు. తనను చూడగానే అతడు కంగారుపడ్డాడు. లుంగీ, షర్ట్ కోసం మరో వైపు పరుగెడుతూనే ''రండి... రండి'' అన్నాడు. తను లోపలికి నడిచింది.

అతడి పరిస్థితి చూసి సిగ్గుపడుతూ, మనసులో నవ్వుకుంటూనే ''ఇవి గోండి'' అంటూ అందించింది.

''ఏమిటివి?''

''కూరలు''

''వద్దండి...'' అతడు మొహమాటపడుతుంటే, తనే బలవంతపెట్టింది. కాదనలేక తీసుకున్నాడు.

**అడల్ట్స్ ఓన్లీ కథ!** **A**

అప్పటినుంచి అతడు తనతో. మ కాస్త చనువుగా మసలుకో గాడు.

ఓ రోజు ఆఫీసునుంచి త్వరగా చ్చిన అతడు ఇంటిముం బట్టలు ఆరే స్తున్న తనను చూసి దగ్గరగా వ పలికాడు.

''ఏదేమైనా మీరు చాలా దుర ష్టవంతులని మాత్రం చెప్ప లను''

తను ఆశ్చర్యపోయి అడిగింది ఎందుకని?''

అది ఆనందమో లేక ఇబ్బందిక మైన ఫీలింగో ఏదో అర్థం కాని భావం ఒకటి మనసులో కదలాడింది. న్నాడు ఉదయమే రోజూ నే కూర తీసుకుని అతడి ఇంటికి వెళ్లినపుడు తడు అడిగాడు ''నేను ని అలా అన్నందుకు మీరు బాధపడ్డారా?''

''లేదు... లేదు బాధపడలేదు నీ...'' అంటూ తను న ంది.

''నాకు అర్థమైంది. మీరు నా టలకు బాధపడలేదు గా , ఇలా ఎందుకన్నాడా? అని ఆలోచిస్తున్నారు ంతేకదూ?''

''తను నెమ్మదిగా తలాడించిం .

అతడు చెప్పాడు. ''మగాడు లో కష్టి సంపాదించుక న్నాడు. బాగానే ఉంది కానీ... అదే మగ ఇంట్లో ఉన్న ఆడదాని ష్టాన్ని కూడా అర్థం చేసుకోవాలండీ... తను ఎంత కష్టపడైనా భార్యను ఖపెట్టడానికి ప్రయత్నించాలండీ. ప్రతి రోజూ స్తూనే ఉన్నాను. మీరు దయం లేచిన ప్పటినుంచి సాయంత్రం వరకూ ష్టపడుతూనే ఉంటారు. రి మీవారు మీకష్టం గుర్తించి ఆ కష్టం తగ్గిం నికి ఎలాంటి ప్రయత్నా గా చేస్తున్న ట్టుగా నాకనిపించడం లేదు. అం కే నిన్న బాధగా అనిపిం అలా నోరు జారేసాను''

''ఫర్వాలేదు లెండి'' అనేసి త అక్కడినుంచి ఇవతలికి చ్చేసింది.

అప్పుడే తను మొదటిసారి ఆ చనలో పడింది. నిజమే! నేను ఇంతగా శ్రమపడు న్నాను నా కష్టాన్ని ఆయన గుర్తించడం లేద నా కష్టం తగ్గించాలని ఆయన ఎలాంటి ప్రయత్న మూ చేయడం లేదు. ఆయన తననో పనిమనిషి భావిస్తున్నా డేమో తనిలా వళ్ళు మరిచి పని , సురేష్ అన్నట్టు తన 'అత్యద్భుత సౌందర్యం' క పోతుందేమో!

తనలో అసంతృప్తి బయలుదే ది. అదే సమయంలో సురేష్ పట్ల ప్రత్యేకమై అభిమానం మనసులో జనించినట్లుగా గుర్తించిం .

ఆ అసంతృప్తి నెమ్మదిగా పెరు తూ వస్తోంది. సురేష్ ఇలాంటి మాటలు మాట్ల డినప్పుడు అసంతృప్తి బాధగా కూడా మారుతో . తన భర్త పట్ల తనకు కొంత నిర్లిప్తత ఏర్పడిపో ంది.

తన భర్త తనకు మానసికంగా రమైపోతూ ఉంటే, సురేష్ తనకు మెల్లగా ద రయిపోతున్నాడు. అదీ ఎంత దగ్గర అంటే తడు తనిప్పుడు 'దేవిగారు ఏం చేస్తున్నారు?' అ పిలిచేంతగా!

అతడి చూపులు, మాటలు, చే లలో చాలా మార్పు వచ్చేస్తుంది. ఆ మార్పు తను కూడా ఆనందిస్తోంది. కానీ ఈ మార్పు క్కడికెళ్తుందో అన్నది ఇంకా అర్థం కావడంలేద

''హాయ్! ఇంతకీ ఫోన్ పట్టుకు ఎక్కడికో వెళ్ళిపోయినట్టున్నారు దేవిగారు''

సురేష్ మాటలతో హారిక ఈ కంలోకొచ్చింది.

''ఎక్కడికో వెళ్లలేదు. ఈ లో లోనే ఉన్నాను'' నవ్విందామె.

''ఈ లోకంలోనే ఉంటే. మరో ఐదు నిముషాలలో అక్కడ ఉంటున్నాను... పెట్టేస్తున్నాను ఫోన్'' అంటూ అతడు లైన్ కట్ చేసాడు.

ఆమె రిసీవర్ హుక్ మీద ఉంచింది.

సరిగ్గా ఐదునిమిషాలలోనే సురేష్ ఆమె ముందు ఉన్నాడు.

''మీవారింకా ఆఫీసు నుంచి రాలేదా?'' ప్రశ్నించాడు అతడు.

''రాలేదు.''

ఇంట్లో నువ్వు ఒంటరిగా ఉంటున్నావన్న ఆలోచన లేకుండా ఆయన సాయంత్రం వేళ క్లబ్బులలోనో, కబుర్లతోనో కాలక్షేపం చేస్తున్నట్టుంది''

ఆమె మౌనంగా ఉండిపోయింది.

''నేను పైకి వెళ్తున్నాను'' అతడు మెట్లెక్కి తన పోర్షన్ వైపు వెళ్లిపోయాడు.

ఆమె నెమ్మదిగా వంటగది వైపు అడుగులేస్తూ మనసులోనే అనుకుంది 'సురేష్ అన్నట్టుగానే ఈమధ్య తన భర్త బాగా ఆలస్యంగా ఇంటికొస్తున్నాడు. బహుశా కొత్త అలవాట్లు ఏమైనా అయ్యాయేమో!'

హారిక వంటగది చేరుకుని అటు చూస్తే, స్టౌమీద వేడిగా ఉప్మా కనిపించింది. ఆమె ఓ ప్లేట్‌లో కాసింత ఉప్మా తీసుకుని మెట్లెక్కి సురేష్ రూమ్ వైపు నడిచింది.

గదిలోకి వచ్చిన ఆమెను చూసి సురేష్ చిరునవ్వు నవ్వాడు. ఆమె దగ్గరగా వచ్చాక ''సారీ దేవి గారూ'' అన్నాడు.

''ఎందుకు?''

''మీవారు క్లబ్బుల కెళ్ళి, కబుర్లతో కాలక్షేపం చేస్తుండొచ్చు అని చెప్పి నీ మనసును బాధపెట్టినట్టున్నాను''

''అలాంటిదేమీ లేదు. ముందీ ఉప్మా తీసుకోండి''

అతడు ఆమె చేతిలోని ఉప్మా ప్లేట్ అందుకుని పక్కనే టేబుల్ మీద పెట్టాడు. కుడిచెయ్యి ముందుకు పోనిచ్చి ఆమె చుబుకం పట్టుకుని తల పైకెత్తాడు. ''నేను... నేనో మాట చెప్పనా?''



# వయాగ్రాతో అంధత్వం?

అవునంటున్నారు యూనివర్శిటీ ఆఫ్ మరియాలాండ్ మెడికల్ సెంటర్‌కు చెందిన హోవార్డ్ పోమెరాంజ్. పురుషులు తమ లైంగిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు, సెక్స్‌లో మరింత తృప్తిని పొందేందుకు వయాగ్రాను వాడితే భవిష్యత్తులో చూపును కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఆయన కొన్ని పరిశోధనలు కూడా చేశారు. అమెరికాకు చెందిన ఈ ఆప్తాల్మజిస్ట్ వయాగ్రా వాడుతున్న అయిదుగురు పురుషుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించినపుడు కొన్ని దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వీరికి మొదట్లో కళ్ళు ... లతగా ఉండడం, క్రమేపీ చూపుమందగించడం జరిగిందని హోవార్డ్ తన పరిశోధనలో కనుగొన్నారు. అందు వయాగ్రా వాడాలనుకునేవారు ఈ విషయాలన్నింటినీ గమనించడం మంచిదేమో!

-శ్రీప్రియ

ఈ మధ్యకాలంలో అతడు ఇలాగే ఏదో సాకుతో తనను తాకుతున్నాడు. అతడి స్పర్శ తన తనువులో ఎంతో కొంత అలజడి రేపుతున్నా అడ్డుచెప్పలేకపోతోంది. ఆమె అతి కష్టం మీద గొంతు విప్పి చెప్పింది

''చెప్పండి''

''ఎందుకు?''

''నీకు ముందుగా పెళ్ళయిపోయినందుకు''

ఆమె పెదవులు బిగపట్టింది

''నీకు పెళ్ళయిపోయినప్పటికీ నిన్ను ప్రేమగా చూసుకునే భర్త దొరికి ఉంటే ఎంతో కొంత సంతోషపడి ఉండేవాడిని. కానీ, నీ పట్ల మీవారు చూపుతున్న ఉదాసీనత చూస్తుంటే నాగుండె తరుక్కుపోతోంది''

ఆమెకూ బాధగానే అనిపించింది. అప్పుడే అతడి చెయ్యి చుబుకాన్ని వదిలి, భుజం మీదకి చేరింది. అతడు మరేదో మాట్లాడుతున్నాడు.

అయితే ఆ సమయంలో ఆమెకు అతడి మాటలు వినిపించుకోవడం లేదు. ఆమె మనసు అతడి చెయ్యి ఏలూకు స్పర్శలోని సుఖానందం ఆస్వాదించడంలో మునిగిపోయి ఉంది.

మరో పది సెకనులు గడవకముందే అతడి రెండో చెయ్యి కూడా ఆమె భుజం మీద వాలింది. ఆమెకు నరాలు పురెపెట్టినట్టనిపించాయి. ఏదో... ఏదో తెలియని అపురూప ఆనందం తన సొంతం అవుతోంది.

అతడి చేతులు భుజాల మీద నుంచి కిందకు జారుతున్నాయి.

'ఇది... ఇది తప్పేమో? తప్పెలా అవుతుంది?!!! తనను సరిగా చూసుకోని భర్త ఉన్నప్పుడు ఇలా చెయ్యడం తప్పు కాదేమో!... ఊహూ! అయినా ఇది భర్తను మోసం చెయ్యడం అవుతుంది.'

ఆమె శరీరం ఆనందిస్తుంటే మనసు ఆలోచిస్తోంది.

మనసు ఓ నిర్ణయం తీసుకోలేకపోయింది. కానీ ఆ మనసు మూలల దాక్కున్న విచక్షణ అప్రయత్నంగా అతడి చేతులు తప్పించి ఒక్క అంగలో అక్కడి నుంచి బయటపడేలా చేసింది.

హారిక ఇంట్లోకి వచ్చి చేరాక కొద్ది క్షణాలపాటు గుండెల మీద చెయ్యేసుకుని అలాగే ఉండిపోయింది. సురేష్ ఇప్పుడిప్పుడే ఇలా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. అయితే చిత్రంగా అతడి మీద తనకు కోపం రావడంలేదు. ఏదో తప్పొప్పుల మీమాంస లేక తను తప్పించుకుంటోంది. కానీ ఏదో రోజు తను అతడిని కాదనలేని పరిస్థితిలో ఇరుక్కుపోతుందని అర్థమయిపోతూనే ఉంది.

తనిప్పుడు ఏం చెయ్యాలి?

★ ★ ★

ఉదయమే కాలింగ్‌బెల్ చప్పుడు కావడంతో హారిక ఇంట్లోనుంచి బయటికొచ్చి అటు చూసింది.

గేటుకి అవతల ఇరవై ఏళ్ళ అందమైన యువతి నిలబడి ఉంది. ఆ అమ్మాయి పక్కనే యాభై ఏళ్ళ వ్యక్తి చేతిలో సూట్‌కేస్ పట్టుకుని ఉన్నాడు.

వాళ్లెవరో తనకు తెలియకపోవడంతో హారిక కాస్త ప్రశ్నార్థకంగా ముఖం పెట్టి ''ఎవరు కావాలండీ?'' అంది

'' మీ ఇంటి మిద్దె మీద సురేష్ అనే వ్యక్తి అద్దెకున్నాడని తెలిసింది. మేము అతడికోసం వచ్చాం''

ఆమె అప్రయత్నంగానే గేటు దగ్గరగా నడిచింది. ''సురేష్ కోసమా? ... ఇంతకీ మీరెవరు?''

''వాడికి బిడ్డనిచ్చి కష్టాలు పడుతున్న వాడి మామనమ్మా నేను. ఇది వాడికి పెళ్లాం''

కాలికింద భూమి కంపించినట్టనిపించింది హారికకు.

''ఆయన... ఆయన అర్ధగంట క్రితమే ఎక్కడికో వెళ్లారు'' అన్నాక చెప్పింది. ''రండి లోపల కూర్చుందురు గాని''

గేటు తీశాక వాళ్లిద్దరూ ఆమెను అనుసరించి లోపలికి వచ్చారు.

వాళ్లకు హాలులోని సోఫాలు చూపించింది హారిక.

ఆరోజు సెలవుదినం కావడంతో పరాంకుశం ఇంట్లోనే ఉన్నాడు.

వాళ్లను హాల్లో కూర్చోబెట్టి. బెడ్‌రూమ్‌లో కొచ్చిన ఆమెను అతడు అడిగాడు ''ఎవరు వాళ్ళు?''

''మనింట్లో అద్దెకుండే సురేష్ భార్య, మామగారట''

అతడు ఆశ్చర్యపోయాడు. ''అదేంటి? అతడు తనకు పెళ్లి కాలేదని చెప్పాడే''

''అదే నాకూ అర్థం కావడం లేదు''

పరాంకుశం తలాడించి, హాల్లోకి నడిచి వాళ్ల ఎదురుగా కూర్చున్నాడు.

ఆయన వివరాలు చెప్పాడు.

''సురేష్‌కి పెళ్లయి రెండేళ్ళయింది. అయితే ఆతగాడికి పెళ్లాం ఇంట్లో ఉంటే ఖర్చనీ, తన తిరుగుళ్లకు అడ్డు అనే భావం ఉంది. అందుకే ఆమెను ఎక్కువకాలం పుట్టింట్లో ఉంచేస్తాడు. అప్పుడెప్పుడో ఓ నెల కాపురం చేశాక ఇల్లు మారుతున్నానంటూ ఆమెను పుట్టింట్లో దించేసాడు. అప్పటినుంచి ఇప్పటివరకూ సరైన ఇల్లు దొరకలేదంటూ లెటర్స్ రాస్తూనే ఉన్నాడు. ఇంక అతడు పెళ్లాన్ని కాపురానికి తెచ్చుకోడేమోనని వాళ్ళే అమ్మాయిని తీసుకొచ్చేశారు.''

ఆ క్షణం హారికకు ఒకే ఒక వాక్యం వినపడుతోంది.

'కొంతమంది మగాళ్లకు భార్యలను సుకుమారంగా చూసుకోవడం ఎలాగో తెలియదండీ'

అది సురేష్ తనతో అన్నమాట. మరి అతడు చేసిందేమిటి?

సురేష్ వచ్చాడు. వాళ్లిద్దర్నీ చూసి కంగారుపడ్డాడు. ''రండి... రండి'' అంటూ వాళ్లను అక్కడినుంచి తన ఇంట్లోకి తీసుకెళ్లిపోయాడు.

అప్పటికీ హారిక తేరుకోలేదు. శిలా ప్రతిమలా నిలబడిపోయింది.

ఆమెను అలా చూసిన పరాంకుశం మొదట ఆశ్చర్యపోయి, వెంటనే నవ్వేస్తూ అన్నాడు ''అదేంటోయ్. వాళ్ల గొడవ విని, నువ్వు దిగులు పడిపోయావ్. ఈకాలంలో కొంతమంది మగాళ్ళు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. పెళ్లాన్ని పుట్టింట్లో వదిలేస్తే కొంతఖర్చు తప్పిపోతుంది కదా అనుకుంటున్నారు... సర్లే! వాళ్లగొడవ మనకెందుకు''

''నీ బాధ నాకర్థమైంది... చూడు! మనకి ఈ ఇల్లు, నాకో చిన్న ఉద్యోగం ఉన్నాయి. అందుకే సాయంత్రం వేళ మరో చిన్న వ్యాపారం స్టార్ట్ చేశాను. అదే చిట్స్ బిజినెస్. ఈమధ్య ఇంటికి ఆలస్యంగా రావడానికి కారణం అదే''

ఆమె గుండెకింద నరమేదో మెలిపడింది.

గురివిందగింజల్లాంటి మగాళ్ళు ఆడవాళ్లను లోబరుచుకోవాలని కోరిక కలిగితే మొదటగా చేసే పని ఆ స్త్రీకి భర్త మీద ఏదోరకంగా విముఖత కలిగేలా చేయడం. సురేష్ ఈవిషయంలో చాలా వరకూ విజయం సాధించాడు. తన అదృష్టం బాగుండి, తప్పు చేయకుండా కొద్దిలో తప్పించుకోగలిగింది.

పెద్ద ప్రమాదం తప్పిపోయినట్టు ఆమె భర్తను కౌగిలించుకుని దీర్ఘంగా నిశ్వసించింది. ★

